సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 07 మే 2024 | పేజీలు 8

# అందరం కలసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.జీ భరత్



టీడీపీ చేరుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అందరం కలిసికట్టుగా ఉండి రాష్ట్రాన్ని కాపాడుకుందామని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. తెలుగుయువత నగర అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో 14వవార్డు వైసీపీకి చెందిన షేక్‌బాబు, తెలుగు చందు, షేక్‌అబేద్, షేక్‌అక్బర్, మాలిక్, షేక్షాలతోపాటు యువకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీజీ భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్రం అల్లకల్లోలం అయిందన్నారు. మిగతా 6లో

# నాది విజన్.. జగన్‌ది పాయిజన్



చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న టీజీ.భరత్



పసిపాపను ముద్దాడుతున్న చంద్రబాబు





ప్రజలకు అభివాదం చేస్తున్న చంద్రబాబు

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** పరిపాలన, అభివృద్ధి విషయంలో తనది విజన్ అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు పాయిజన్ లాంటివని మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోపించారు. సోమవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా సభకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మిట్ట మధ్యాహ్నం దాదాపు గంటపాటు చంద్రబాబు ఉత్సాహంగా మాట్లాడారు. మిగతా 2లో

- మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట
- నార్సీ విధానం పాటిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి
- ఇక భూములన్నీ ఆక్రమించేస్తారు
- భూమి మీదైతే..బొమ్మ ఆయనదెందుకు ?
- జగనన్న భూహక్కు పత్రం, భూహక్కు చట్ట ప్రతులను కాల్చివేత
- జగన్ ప్రభుత్వం పై నిప్పులు
- కాటసాని కబ్జాదారుడంటూ తీవ్రమైన ఆరోపణ
- పాణ్యం ప్రజాగళంలో నారా చంద్రబాబునాయుడు



బహిరంగ సభలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

# ప్రశాంతంగా ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

- మొదటి రోజు జిల్లాలో 31.59 శాతం ఓటింగ్ నమోదు
- ఓటు హక్కును ఉపయోగించుకున్న 6,530 మంది
- హెూం ఓటింగ్‌ను ఉపయోగించుకున్న 64 శాతం మంది



ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ప్రక్రియ సోమవారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని కర్నూలు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో, అలాగే నంద్యాల పార్లమెంటు పరిధిలోని పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ఉదయం 9.00గంటలకే ప్రారంభమైంది. సోమవారం, మంగళ, బుధవారాల్లో ఈ ఓటింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్వహించనుంది. మిగతా 2లో

# చంద్రబాబు కూటమిని ఓడించడమే మన లక్ష్యం



ప్రచారంలో పాల్గొన్న బుట్టా రేణుకా

- అబద్ధపు హామీలతో మళ్లీ మోసపోకండి
- జగనన్న చెప్పాడంటే చేస్తాడు..నవరత్నాలు మళ్లీ మీ ఇంటికే
- పేదలకు అండగా నేనుంటా.. అభివృద్ధిని అందిస్తా..
- త్రాగునీటి,సాగునీటి కష్టాలు తీరుస్తా
- ఎన్నికల రోడ్డుషోలో బుట్టా రేణుకా

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలను మోసంచేసి పాలన అందించిన చంద్రబాబు మరోమారు కూటమి కట్టుకుని మీ ముందుకు వస్తున్నారని ఆ కూటమి హామీలన్ని అమలుకు సాధ్యం కానివి అని తెలుసుకుని చంద్రబాబు కూటమిని మన ముందున్న ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగాపెట్టుకోవాలని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక పిలుపునిచ్చారు. సోమవారం ఐరన్‌బండ, మిగతా 2లో

# జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

- పోస్టల్ బ్యాలెట్‌లో 5,511 మంది

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేష్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు వెల్లడించారు. సోమవారం రాత్రి 7గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు,శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పిఓలు,ఏపీవోలు,ఓపీవోలు మొత్తం 5,511మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు మిగతా 2లో



ఓటు హక్కును వినియోగించుకుంటున్న అత్యవసర సర్వీసుల ఉద్యోగ సిబ్బంది

# చంపేశారా..? తొలగించారా..!

- ఓటర్ లిస్టులో పేర్లు గల్లంతు..
- లబోదిబోమంటున్న ఓటర్లు..
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఓటర్లు..
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు



2లో

విలేకర్ల ముందు వాపోతున్న ఓటర్లు

సూర్య



## ప్రశాంతంగా ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

(మొదటి పేజి తరువాయి)

ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు వినియోగించుకున్నారు. అలాగే 40శాతంకు మించిన దివ్యాంగులకు, 85ఏళ్లుపైబడిన వృద్ధ ఓటర్లకు ఇంటి వద్దనే ఓటు వేసే సరికొత్త విధానానికి ఎన్నికల సంఘం శ్రీకారంచుట్టగా ఈ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైం ది. ఎన్నికల నిర్వహణలో ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇందులో ఆయా నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ సెంటర్లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేయగా వాటిలో పోలింగ్ ప్రక్రియ జరిగింది. జిల్లాలో సుమారు 20వేలమంది ఉద్యోగులు, ఇతర అత్యవసర సర్వీస్ విభాగాల్లో ఉన్నవారు ఆయా కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును పొందారు.మొదటి రోజు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 21,351 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవాల్సి ఉండగా 6,530 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.సూమారు31.59 శాతం మంది తమ ఓటును వినియోగించుకున్నారు.అలాగే 85 సంవత్సరాలు నిండిన వృద్ధులకు,40 శాతం అంగ వైకల్యం ఉన్న దివ్యాంగులకు సంబందించి ఏర్పాటు చేసిన హోం ఓటింగ్ సిస్టంలో జిల్లా వ్యాప్తంగా 997 మంది ఓటర్లు ఉండగా అందులో 634 మంది తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు.ఈ ప్రక్రయలో 64 శాతం మంది తమ ఓటును వినియోగించుకున్నారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ మంగళ,బుధవారాల్లో సైతం ఫెసిలిటేషన్ సెంటర్లలో జరుగుతుందని జిల్లా రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు.

## చంపేశారా..? తొలగించారా..!

**కోసిగి,మేజర్ న్యూస్:** ఓటరు జాబితాలో తమపేర్లు కనిపించకపోవడంతో మమ్మల్ని చంపేశారా..? లేకా తొలగించారా..! అని ఓటర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఓటరు స్లిప్పులు పంపిణీని సంబంధిత అధికారులు చేపట్టడం జరిగింది. ఈనెల 13న ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఓటర్లకు ఓటరు స్లిప్‌లను అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణీచేయాలని ఆదేశాలున్నాయి. అయితే అధికారులు పోలింగ్‌తేది దగ్గరకు వస్తున్న సమయంలో ఓటరులిస్టు ఎవరికి ఇస్తున్నారో..ఎవరికిలేదో.. ఇంతకు ఓటరు లిస్టులో పేరుందా..? లేదా.. అనే మానుమానాలతో ఓటర్లు ఉన్నారు. ఓటరలిస్టు పంపిణీచేయడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఓటర్లు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బండారి ఈరన్న (సన్.ఆఫ్ )రామదాసు, సజ్జలగుడ్డం ముక్కన్న (సన్.ఆఫ్ )అయ్యన్న, వడ్డే యల్లమ్మ (వై.ఎఫ్ ఆఫ్) అయ్యన్న, వడ్డే రామయ్య (సన్.ఆఫ్ ) ముక్కన్న ఓటర్లు తమ పేర్లు ఓటరులిస్టులో పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓటరు లిస్టుకొరకు అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగినా.. మాకేమి తెలియదు, మాకు సంబంధంలేదు అని అధికారులు చెప్పడం జరుగుతుంనద్నారు. ఓటరు కార్డుకు తమ ఆధార్‌కార్డు నెంబర్లు నమోదుచేసుకున్న అధికారులే మా పేర్లు లేదంటే ఎలా..? అని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ ఓటును తొలగించారా.. లేక చంపేశారా... అని వాపోతున్నారు. అయితే అధికారులు ఓటరుకు ఆధార్‌కార్డు లింక్ చేసే సమయంలో ఇంటింటికి వెళ్ళకుండా ఎక్కడ పడితే అక్కడ తూ..తూ.. మంత్రంగా సర్వే చేయడం వల్లే తమపేర్లు లేవని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అన్ని అర్హత ఉన్న మాకు ఓటు హక్కు కల్పించాలని ఎలక్షన్ అధికారులను కోరుతున్నారు.

**తహశీల్దార్ వివరణ:** ఈవిషయంపై తహశీల్దార్ మురళీని వివరణ అడుగగా ఓటరులిస్టులో పేర్లును తనిఖీచేసుకోవాలని, సంబధిత అధికారులను సంప్రదించాలన్నారు. ఓటరు లిస్టులో పేరు ఉందా..లేదా.. అని గతంలో తనిఖీచేసుకోవాలని ఆదేశాలు జారీచేశామన్నారు. పేర్లు లేక పోతే మేమేమి చేయలేమని ఎలక్షన్ డ్యుటీలు బిజీగా ఉన్నామని చెప్పడం విడ్డూరం.

## జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

(మొదటి పేజి తరువాయి)


వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

32.5శాతంగా నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి ఈనెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితర దరఖాస్తు చేసుకున్న వారందరు ఎక్కడైతే శిక్షణ పొందుతున్నారో ఆయా ప్రాంతాలలోని 7,8 తేదీలలో కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకొనేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర సర్వీసులు, ఇతర విభాగాలకు సంబంధించిన సిబ్బంది అందరూ ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫశ్రీసిలిటేషన్ సెంటర్‌లలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఫారం–12డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని వైపిపిఎం హైస్కూల్, జూనియర్ కళాశాల, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం గిరినాథ్ సెంటర్‌లోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాపటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు. నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం చేసిన ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్‌లో పాల్గొనే ఉద్యోగులకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఓటింగ్ చేసేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## చంద్రబాబు కూటమిని ఓడించడమే..మన లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

యనకండ్ల,గుడేకల్లు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బాగంగా రోడ్డుషో నిర్వహించారు. ఈ సందర్భంగాఆమెమాట్లాడుతూ జగనన్న ఏది చెప్పాడో అది చేసిచూపుతారు.. జగనన్నలా సంక్షేమం అందించకుండా పేదల జీవితాలతో చెలగాటం ఆడే చంద్రబాబు మనకొద్దు.. ఇచ్చిన మాటమీద నిలబడని నేతను మనం ఎన్నుకుంటే మళ్లీ ఐదేళ్లు పేదల జీవితాలతో ఆడుకుంటారని గుర్తుకు చేశారు.. ఒక సారి ఎమ్మిగనూరు ప్రాంత ప్రజలు అవకాశం అందించి చూడండి చెన్నకేశవరెడ్డి సహాయ సహకారాలతో పాటు జగనన్న ఆశీర్వాదంతో యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా చిన్నతరహా పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తా.. పేదల కుటుంబాలను ఆదుకుంటా..శివారు కాలనీలను రూపురేఖలు మార్చేస్తా.. అంటూ బుట్టా రేణుక గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండల ప్రజలకు హామీల వర్షం కురిపించారు. ప్రదాన రహదారుల మీదుగా జరిగిన ఎన్నికల రోడ్డుషోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జగనన్న ఆశయసాదనలో తన పయణం కొనసాగుతుందన్నారు. పేద కుటుంబాలకు తాను వెన్నంటి ఉంటాన న్నారు. ప్రతి పల్లెలో తాగునీటి కస్టాలు తీర్చడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 14 చెయ్యని సంక్షేమం జగనన్నతో సాధ్యం అయ్యిందన్నారు. మన ముందున్న ఎన్నికల్లో గెలవాలని అమలుకు నోచుకోని హామీలతో మీముందుకు వస్తున్న కూటమి నేతల మాటలు నమ్మకండి ..చెప్పింది చేసే మన జగనన్న కోసం రెండు ఓట్లు ప్యాన్‌కు బటన్ నోక్కండి ఈ నెల 13వ తేదిన అధికారంలోకి వచ్చిన వెంటనే నవరత్నాలు –02 తో మరో మారు సంక్షేమం అందుతుందన్నారు. ఇక్కడ సాగునీటి ప్రాజక్టులు వచ్చాయన్నా, పూర్తి అయ్యాయి అన్నా అది మన రాజన్న ప్రభుత్వంలోనే కాని ఏనాడు కూడా చంద్రబాబు రైతుల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు.

**మోసాలబాబువద్దు..జగనన్నపాలనేముద్దు..బిఆర్ :**అపద్దపు హామీలతో గద్దెనెక్కాలని చూస్తున్న మోసాల బాబు మనకొద్దు.. ఇచ్చిన మాటకు కట్టుబడి పాలన అందిస్తూ నవరత్నాలు అనే పథకాలతో సంక్షేమం గడప గడపకు చేరుస్తున్న జగనన్న పాలనే ముద్దు.. అది గమనించి చంద్రబాబు కూటమి అభ్యర్థిని ఓడించాని ఎమ్మిగనూరు మండల వైకాపా కన్వినర్ బిఆర్ బసిరెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రజలను దోచుకునే 14 ఏళ్లు ఏ ఒక్క హామీలను నెవేర్చలేక పోయ్యారన్నది గుర్తుంచుకుని తీర్పునివ్వండి అన్నారు. జగనన్న మీ మీద ఉన్న నమ్మకంతో పొత్తులతో కలిసి రాలేదన్నారు. మంచి చేసి ఉంటేనే ఓటు అడగుతున్నా జగన్ వైపు ప్రజలు నిలబడాలి అన్నారు. ఇక్కడ బుట్టారేణుకమ్మతో పాటు పార్లమెంటుకు బివై రామయ్యను గెలిపించడానికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వ్యేలని తెలిపారు.

# నాది విజన్ ..జగన్‌ది పాయిజన్

(మొదటి పేజి తరువాయి)

జగన్ పాలన బాగుందా? అంటూ ప్రశ్నల పరంపర కురిపించారు. ప్రజల నుండి వాటికి సమాధానం రాబట్టారు. జగన్ పాలనపై నిప్పుల వర్షం కురిపించారు. జగన్ పాలన అరాచకం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను కడితే ఆయన కూల్చడమే పనిగా పెట్టుకున్నారని ప్రజావేదిక కూల్చివేతనుగుర్తు చేశారు. జగన్‌ది నార్సీ విధానం అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ విరుచుకుపడ్డారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని దుయ్యబట్టారు. ఎలాంటి కేసు నమోదు చేయకుండానే అరెస్టు చేసి ఆ తర్వాత కేసులు నమోదు చేశారంటూ తన అరెస్టు గురించి ప్రస్తావిస్తూ ఇక ఈ పాలనలో సామాన్యులకు రక్షణ ఎక్కడిదని ప్రశ్నించారు. మీ భూమి పత్రం జగనన్న భూ హక్కు పత్రం పేరుతో ఆయన ఫోటోలు వేసుకోవడం ఏమిటని నిలదీశారు. కొత్తగా తెచ్చిన భూ హక్కు చట్టం పేరుతో మీ భూములన్నీ కొట్టేయాలని చూస్తున్నాడంటూ ఆ రెండు పత్రాలను కాల్చి బూడిద చేశారు. జగన్‌కు అమ్మ, చెల్లి అన్న కనికరం లేదని, చెల్లి కట్టుకున్న చీరపై కామెంట్లు చేసే స్థాయికి జగన్ దిగజారిపోయారని అన్నారు.

ఇటీవలే ఒక డాక్టర్ చేసిన పరిశోధనలో నార్సీ విధానం తెలిసిందన్నారు చంద్రబాబు. హిట్లర్... బిన్‌లాడెన్... తాలిబన్‌ల నియంత్రృత్వ విధానాలే నార్సీ విధానమని, అలాంటి విధానాలనే జగన్మోహన్‌రెడ్డి పాటిస్తున్నాడని ఆరోపించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపించడమే నార్సీ విధానమని చెప్పారు. తనను కూడా అలాగే జైలుకు పంపించారని, రాష్ట్రంలో సామాన్యులకు రక్షణ లేదన్నారు. కట్టినవి కూల్చేయడం కూడా నార్సీ విధానమని చెప్పారు. జగన్ ఒక సైకో అన్నారు. అలాంటి సైకో పాలన మళ్లీ మరో సారి కావాలా? అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి కావాలంటే తెదేపాకు..కూల్చివేతలు, నిరంకుశ విధానాలు కావాలంటే జగన్‌కు ఓటు వేయాలన్నారు. నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా? డిఎస్సీ ఎందుకు వేయలేదు? ప్రాజెక్టుల నిర్మాణం ఎందుకు ఆపివేశారు? వైకాపా అధికారంలోకి వచ్చాక అదనంగా ఒక్క ఎకరాకైనా సాగు నీరిచ్చారా? అంటూ చంద్రబాబు వరుసగా ప్రశ్నల వర్షం కురిపించారు. మందుప్రియులకు జె బ్రాండ్ పంపిణీ చేస్తూ ధరలు పెంచి ఆ సొమ్ములతో జేబులు నింపుకుంటున్నాడంటూ నిప్పులు కురిపించారు. 90 ఎంఎల్ తాగితే కిక్కెక్కదు... 180 ఎంఎల్ తాగితే చుక్కలు కనిపిస్తాయ్... అంతకంటే మించి తాగితే కడపులో మంటలు పుడతాయ్..ఆడపడుచుల మంగళసూత్రాలు తెగిపోతాయ్... ఇలాంటి పాలన కావాలా? అంటూ ఆగ్రహంగా ప్రశ్నించారు. గంజాయి పాలన కావాలా? అంటూ గట్టిగా ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం అధోగతి పాలైందన్న ఆయన దీన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.

పునర్నిర్మించాల్సిన రాష్ట్రానికి తాను డ్రైవర్‌గా ఉండాలనుకుంటున్నానని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం తెదేపా సూపర్ సిక్స్ పథకాలను తీసుకువచ్చిందన్నారు. వృద్ధాప్య పింఛన్ 4వేల రూపాయలకు పెంచుతానని, ఏప్రిల్ నుండే ఇది వర్తిస్తుందని, జూలై నెలలో అవ్వతాతలకు 7వేల రూపాయల పింఛన్ డబ్బులు ఇస్తామన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు నెలకు 1500 రూపాయల చొప్పున 18వేల రూపాయల ఇస్తానన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థి తల్లికి తల్లికి వందనం పేరు మీద సంవత్సరానికి 15వేల రూపాయలు ఇస్తానన్నారు. ఇంట్లో ఎంత మంది చదువుకుంటుంటే అందరికీ ఇది వర్తిస్తుందన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం ఉచితమని చెప్పారు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయబోతున్నట్లు ప్రకటించారు. ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, అంతవరకు నెలకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు.

పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై చంద్రబాబు విరుచుకుపడ్డారు. తొలుత ఆయన పేరు ప్రస్తావించకుండా నిప్పులు కురిపించిన ఆయన ప్రసంగం చివరలో నేరుగా ఆయన పేరును ప్రస్తావిస్తూ భూ కబ్జాదారుడంటూ ఆరోపణ చేశారు. ప్రజలు కాటసాని పేరు చెబితే భయపడుతున్నారంటూ చెప్పారు. జర్నలిస్టుల స్థలాలనూ ఆయన వదలి పెట్టలేదంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. కాటసానిని ఎదుర్కొనేందుకు ఇద్దరు దుర్గామాతలను రంగంలోకి తెచ్చానని, వారిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.










# ఫ్యాన్ కు ఓటు వేసి ప్రజా సేవకుడిని గెలిపించండి

## కాటసాని ఉమామహేశ్వరమ్మ



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజా సేవకుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి గెలిపించాలని కాటసాని సతీమణి ఉమామహేశ్వరమ్మ ప్రజలను కోరారు. సోమవారం మండల పరిధిలోని సోమయాజుల పల్లె చింతలపల్లె పాలకొలను గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని మహిళలు బొట్టు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆమె ప్రజల దగ్గరకు వెళ్లి గ్రామాలు అభివృద్ధి చెందాలంటే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని సంక్షేమ సారథి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకుందామని నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డికి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రతిపక్ష నాయకులు ఎన్నికలవేళ మోసపూరిత హామీ ఇస్తూ కేవలం ఓట్ల లబ్ధి కోసమే చూస్తున్నారని కాటసాని రాంభూపాల్ రెడ్డికి ప్రతిపక్ష నాయకులకు తేడాను గమనించి నిత్యం మీకు అందుబాటులో ఉండి మీకు అండగా ఉండే నాయకుడిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ జెసిఎస్ మండల కన్వీనర్ లోటరీ భాష హుస్సేనాపురం సింగిల్ విండో చైర్మన్ నాగ తిరుపాలు,సోమయాజుల పల్లె సర్పంచ్ జయమ్మ,వైసిపి నాయకులు



మదన్ వెంకట్ రెడ్డి ఆకుల వెంకటరెడ్డి చంద్రారెడ్డి ఆకుల రాజేష్ అబ్రహం తిరుపాలు నాగేశ్వరరావు చింతలపల్లె వైసిపి నాయకులు జి వెంకటస్వామి పెద్ద గిడ్డయ్య రామమద్ది సి నాగన్న ఏ శంకర్ రెడ్డి బి శ్రీనివాసులు పాలకొలను వైసిపి నాయకులు రమేష్ వెంకట్రామిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి నయమతుల్లా, మాజీ సర్పంచ్ వెంకటరమణ, మద్దయ్య రామచంద్రుడు మహబూబ్ బాషా వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సవరణ ప్రకటన

మా కక్షిదారుడైన వంకదార శ్రీధర్, తండ్రి–లేట్ వంకదార గోపాలక్రిష్ణమూర్తి, ఇ.నెం.17–79, జుమ్మామసీదు వీధి, పార్కు రోడ్డు, నంద్యాల టౌన్ – మండలం, నంద్యాల జిల్లా నివాసి అయిన మా కక్షిదారుని తరుపున యావన్మదికి తెలియజేయు నోటీసు ఏమనగా!

మా కక్షిదారునికి పెద్ద చెంగళరాయుడు జేజినాయన కావలయును. సదరు పెద్ద చెంగళ రాయుడు గారు 20–9–2000వ తేదిన వృద్ధాప్యరీత్యా మరణించినారు. మా కక్షిదారుని త ండ్రి పేరు వంకదార గోపాలక్రిష్ణమూర్తి మరియు తల్లి గారి పేరు వంకదార సుజాత. మా కక్షిదారుని తల్లి గారు 17–7–2020వ తేదీన కరోనా కారణంగా మరణించినారు. అయితే మరణించుటకు ముందు మా కక్షిదారుని తల్లిదండ్రులు ఇరువురు 11–5–2019వ తేదీన ఒక మదింపు లేని వీలునామాను వ్రాయించి యుండినారు. అయితే ఈ ప్రకటనను 27.12.2023వ తేదీన ఇదే వీలునామ గురించి ప్రచురించి యున్నాము. అయితే పొరపాటుగా వీలునామ తేదీ 11.5.2010గా ప్రచురించి యున్నారు. అయితే అసలు వీలునామా తేదీ 11.5.2019గా గుర్తించగలరు. ఈ వీలునామా ప్రకారం మా కక్షిదారుని తండ్రి తన యావత్తు స్థిర చరాస్తులు తన తదనంతరం మా కక్షిదారునికి చెందులాగున వ్రాయించి వున్నారు. కావున ఈ క్రింద తెలిపిన షెడ్యూలు ఆస్తులపై మా కక్షిదారునికి తప్ప ఇతరులు ఎవ్వరికీ ఎలాంటి హక్కులు లేవని తెలుపడమైనది. ఒక వేళ ఏవైనా అభ్యంతరములు ఉన్న యెడల మా కక్షిదారునికి లిఖితపూర్వకంగా ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల లోపు తెలుపవలసినదిగా కోరడ మైనది.

షెడ్యూలు దాఖలా ఆస్తుల వివరములు:

1. నంద్యాల మండలం, కొత్తపల్లె గ్రామంలోని సర్వే నెం.1262/1ఎ3 పైకి ఎ 0–80 సెంట్లు, 1262/1ఎ1 పైకి ఎ 0–75 సెంట్లు వెరశి ఎ 1–55 సెంట్లు
2. పాణ్యం మండలం, కౌలూరు గ్రామంలోని నాన్–అగ్రికల్చర్ భూమి అయిన సర్వే నెం. 478/1పి : 479/1పి ఎ 12–12 1/4 సెంట్లు
3. పాణ్యం మండలం, కౌలూరు గ్రామంలోని నాన్–అగ్రికల్చర్ భూమి అయిన సర్వే నెం. 473 సి2/ఎ : 475, 476, 477 ర్ల పైకి ఎ 13–98 1/2 సెంట్లు
4. నంద్యాల టౌన్ యస్.బి.ఐ కాలనీలోని సర్వే నెం. 2299/2 పైకి ఎ 0–11 సెంట్ల 532 లింకులు, ఇందులోని ఇ.నెం. 29/178–1ఎ–3–ఎ–3
5. నంద్యాల టౌన్‌లోని ఇ.నెం. 25/465 ఎఫ్, గల ఆర్.యస్. రోడ్డు ఏరియాలోని ఆర్.సి.సి. మిద్దె యిల్లు
6. నంద్యాల టౌన్‌లోని పార్క్ రోడ్డు ఏరియాలోని ఇ.నెం. 17/79 గల ఆర్.సి.సి. మిద్దె ఇల్లు
7. నంద్యాల టౌన్‌లోని పార్క్ రోడ్డు ఏరియాలోని ఇ.నెం. 17/39 గల ఆర్.సి.సి. మిద్దె ఇంటిలో భాగం
8. నంద్యాల టౌన్‌లోని మేడం వారి వీధి ఏరియాలోని ఇ.నెం. 19/171: గల ఆర్.సి.సి. మిద్దె యిల్లు
9. నంద్యాల టౌన్‌లోని పార్క్ రోడ్డు ఏరియాలోని ఇ.నెం. 17/144–1: గల ఆర్.సి.సి. మిద్దె యిల్లు
10. ఊడుమాల్పురం గ్రామంలోని సర్వే నెం. 348 పైకి ఎ 0–17.309 సెంట్లు

జి.వి.యన్.ప్రసాద్
అడ్వకేట్
సెల్:9398934208


# ప్రశాంతంగా ఎన్నికలకు సహకరించండి : సీఐ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికలలో గ్రామాలలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోవెలకుంట్ల సీఐ జయచంద్ర, ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఆళ్ళగడ్డ డీఎస్పీ శర్ఫుద్దిన్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం సంజామల పోలీస్‌స్టేషన్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయచంద్ర మాట్లాడుతూ గ్రామాలలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఘర్షణలకు పాల్పడిన, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఇప్పటికే ఆయా గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఆయా పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు కూడా ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టిలకు చెందిన నాయకులు పోలీసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ జయచంద్ర


**Format C-1**

*(for candidate to publish in Newspapers, TV)*

Declaration about criminal cases

*( As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (CIVIL) 536 OF 2011( Public Interest Foundation &ors.V..Union of India &Anr.)*

Name and address of Candidate :**Nasyam Mohammed Farook s/oNasyamMohammedIbrahim Khaleel,**
Resident of D.No: 2-258, Nasyam street,
Nandyal Town, Nandyal District,
Andhra Pradesh State, Pin code: 518 501

Name of Political party: **TELUGU DESAM**
Name of Election : **General Election to Andhra Pradesh Legislative Assembly**
Name of Constituency : **139, Nandyal Assembly Constituency**

I, **Nasyam Mohammed Farook**(name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| Sl.No. | Name of Court | Case No. dated | Status of Case(s) | Section(s) of concerned and description of offence(s) |
|---|---|---|---|---|
| Nil | Nil | Nil | Nil | Nil |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Judicial First Class Magistrate for Railways – Guntur C.C.146/2015 29-07-2016 | Sec. 174(a) r/w 146 & Railway Act Directed to pay a fine of Rs 500/- in default to undergo imprisonment for two months | **Rs 500-00 - Paid** |
| 2 | Judicial First Class Magistrate for Railways – Guntur C.C.149/2015 29-07-2016 | Sec. 174(a) r/w 146 & 147 Railway Act Directed to pay a fine of Rs 500/- in default to undergo imprisonment for two months | **Rs 500-00 - Paid** |
| 3 | Judicial First Class Magistrate for Railways – Guntur C.C.151/2015 29-07-2016 | Sec. 174(a) r/w 146 & 147 Railway Act Directed to pay a fine of Rs 500/- in default to undergo imprisonment for two months | **Rs 500-00 - Paid** |

Sd/ **Nasyam Mohammed Farook**
**139, Nandyal Assembly Constituency**


# అసెంబ్లీలో సామాన్యుల గొంతుకను వినిపిస్తాం

- **నేతాజీ ఆలోచనలు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం**
- **ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి బత్తుల చెన్నయ్య**

**కల్లూరు మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే అసెంబ్లీలో సామాన్య ప్రజల గొంతుకనై సమస్యలు వినిపించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పాణ్యం అభ్యర్థి అడ్వకేట్ బత్తుల చెన్నయ్య అన్నారు. సోమవారం నగరంలోని ఏఐ ఎఫ్బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్తుల చెన్నయ్య మాట్లాడుతూ పాణ్యం లో పెద్ద 36 ఏళ్లుగా ఒకే నాయకుడి గుత్తాధిపత్యం లో ప్రజలు స్వేచ్ఛ లేని జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు. ఆ బానిస సంకెళ్లను తెంచడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు నేతాజీ ఆలోచనలను అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం పరుస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో ఎన్నో ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి అని అన్నారు దామోదరం సంజీవయ్య పుట్టిన పెద్దపాడు గ్రామం తోపాటు చుట్టుపక్క గ్రామాలలో తాగునీటి సమస్య ఉందంటే అది పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. ఉచిత పథకాల పేరుతో ప్రజలను సోమరుభూతులుగా తయారు చేస్తున్నారని విమర్శించారు కార్యక్రమంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర్రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ చక్రవర్తి జిల్లా మహిళా కన్వీనర్ పద్మప్రియ పాల్గొన్నారు.



## ప్రచారం ముమ్మరం చేసిన కాటసాని శివనరసింహారెడ్డి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** తండ్రి గెలుపు కోసం తనయుడు కాటసాని శివనరసింహారెడ్డి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. సోమవారం కల్లూరు మండలంలోని ఉలిందకొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించాలని ప్రజలను కోరారు. సీఎంగా వై.ఎస్.జగన్‌కు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజా సంక్షేమం కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమలంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దాయన కోట్లను గెలిపించుకుందాం

### కోట్ల నివేదితరెడ్డి


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కోట్ల నివేదితరెడ్డి, నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ :** మే 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలలో డోన్ నియోజకవర్గం తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దాయన కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించుకుందామని కోట్ల నివేదితరెడ్డి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కోట్రాయి, తిరునాంపల్లె, గుండాల గ్రామాలలో సోమవారం ఆయా గ్రామాల టిడిపి నాయకులు గిడ్డారెడ్డి, బావిరెడ్డి, గిరిధర్‌రెడ్డి, గుండాల నారాయణస్వామిలతో కలిసి ఇంటింటి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్కా చెల్లెమ్మలారా...

## మరోసారి మీ అన్న శిల్పాను గెలిపించండి

- మహిళల అభివృద్ధి వైసిపితోనే సాధ్యం
- శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి


శిల్పా భువనేశ్వర రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గంలోని ప్రతి మహిళను తన సొంత ఆడపడుచుగా భావించి వారి సంక్షేమాభివృద్ధికి అండగా నిలిచి పొదుపు సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడేందుకు కృషి చేసిన మీ కుటుంబ సభ్యులు, మీ అన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి గెలిపించాలని వైసిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన మహిళల సమావేశంలో ఆయన పాల్గొనగా మహిళ నాయకురాళ్లు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శిల్పా భువనేశ్వర రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్దే ధ్యేయంగా శిల్పా అనేక సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. ప్రతి మహిళ తన ఆడపడుచు అని భావించి సంక్షేమాభివృద్ధిని అందించిన శిల్పాను మరోసారి దీవించాలన్నారు. వైసిపి ప్రభుత్వం పొదుపు మహిళలకు అండగా నిలవడంతో పాటు శిల్పా తోడు ఉండి వారికి సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. మహిళలు మహారాణులుగా ఉండాలంటే మీ కుటుంబ సభ్యులు, మీ అన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్తి శిల్పా చక్రపాణి రెడ్డిని దీవించి మరోసారి ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్‌కు ఓటెయ్యండి


ప్రచారంలో మాట్లాడుతున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి

- ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాదే
- నయవంచన చంద్రబాబు నైజం
- రాష్ట్రం సుభిక్షంగా ఉంటే ఓర్వలేడు
- ఓటుతో టీడీపీకి మరోసారి బుద్ధి చెప్పండి
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమ పాలన రావాలన్న ఒకటో తేది పింఛన్ ఇంటి వద్దకే రావాలన్న ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గని, ఉండుట్ల, పైబోగుల ఎల్కేతండా, మంచాలకట్ట గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మంచాలకట్ట గ్రామంలో నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున గజమాలతో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన నచ్చక, సంక్షేమ ఆంధ్రప్రదేశ్‌ను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు కుట్ర రాజకీయాలకు కూటమి పేరిట తెర తీశారని, ఎంతమంది కలిసి వచ్చిన వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ప్రజాసంక్షేమం ఏనాడు పట్టని చంద్రబాబు నేడు అడ్డదారిలో అందలమెక్కెందుకు చెయ్యని ప్రయత్నాలు లేవన్నారు. నేడు వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలన్న రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రిగా వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా మరోసారి నన్ను గెలిపించాలని కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గని ఉప సర్పంచ్ ఆనందరెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు శివరామిరెడ్డి, జడ్పిటీసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ గని సర్పంచ్ కత్తి తులసమ్మ సొసైటీ ఛైర్మెన్ పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాలునాయక్, ఉండుట్ల, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, రఘుమాధవరెడ్డి, కొరటమద్ది కృష్ణారెడ్డి, మధుసూధన్ గుప్తా, గడివేముల ఉప సర్పంచ్ బాలచిన్ని, దేశం సంజీవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మహేశ్వరెడ్డి, సివి. రమణయ్య, దస్తగిరిరెడ్డి, కత్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి మారుపేరు టిడిపిని తరిమేద్దాం

- ప్రజాపాలన ప్రభుత్వానికి అండగా నిలుద్దాం
- పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి


వార్డులో ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ :** అవినీతికి మారుపేరైన తెలుగుదేశం పార్టీని రాష్ట్రం నుండి తరిమేద్దామని, ప్రజా ప్రభుత్వాన్నికి మరోసారి అండగా నిలుద్దామని పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని 1, 2, 3, 4, 5, మరియు 12, 13వ వార్డులలో పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలోని గడపగడపకు తిరుగుతూ సిఎం జగన్ ప్రకటించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కున్నారని, ఏ చిన్న పథకం కావాలన్నా ముందు ఆ పార్టీ నాయకుల జేబులు నింపితన తరువాతనే సామాన్యులకు పథకాలు అందేవన్నారు. అలాగే వారి పార్టీకి చెందిన వారికే పథకాలు అందే విధంగా పాలన సాగించేవారన్నారు. కాని 2019 ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి పార్టీలు, కులమతాలకు అతీతంగా, అర్హత ఉంటేచాలు సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం జగనన్న ఒక్కరేనన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తున్నారంటే అది రాజన్న కుమారుడు మన జగనన్న పాలనతోనే సాధ్యమైందన్నారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కూడా కేవలం 2019 ఎన్నికల తరువాతనే జరిగిందని, గత టిడిపి పాలనలో పత్తికొండ నియోజకవర్గ ప్రజలు పడి అవస్థలు వర్ణణాతీతమన్నారు. ఈనెల మే13వ తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మకు, కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై.రామయ్యలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, పట్టణ వైకాపా నాయకులు, పత్తికొండ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గట్టు ఆరీఫ్, పట్టణ వైకాపా కన్వీనర్ వెంకట్‌నాయుడు, బొమ్మన రఘురెడ్డి, అనీల్‌రెడ్డి, ఆగస్టీన్, చక్రపాణిరెడ్డి, ఎంపిటిసిలు నాయకంటి చిట్టెమ్మ, ముత్యాల దేవమ్మ, వార్డు మెంబర్లు చాకలి మధు, శంకర్, ముత్యాల దేవరాజ్, నాగిరెడ్డి, అనకల బాలాజీ, నాయకంటి రాజు, చాకలి వెంకటరాముడు, చాకలి రామకృష్ణ, సిద్దయ్య, రెహమాన్, ముత్యాల పెద్దన్న, నాయకంటి వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైసిపి పార్టీ పొత్తు

## పేద ప్రజలతోనే అన్న జగనన్న

- వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుసినే విరుపాక్షి
- అక్క,చెల్లమ్మలకు సంక్షేమ పథకాలు అందాలంటే వైసిపికే మీ ఓటు
- భూములు ఇచ్చే వాడిని కాని లాక్కునేవాడిని కాదు అన్న జగనన్న
- చిప్పగిరి, దేవనకొండ మండలాల్లో విరుపాక్షి విస్తృత ప్రచారం

**ఆలూరు, దేవనకొండ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మూడు పార్టీలు ఏకమై పొత్తులు పెట్టుకొని వైసిపిని ఓడించాలని అనుకుంటున్నారని కాని నా పొత్తు పేదప్రజలతోనే అని ఆలూరు వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి అన్నారు.సోమవారం దేవనకొండ, చిప్పగిరి మండలాల్లో ఆయన విస్తృత వైసిపి నాయకులు హరిచక్రపాణిరెడ్డి, సురేంద్రరెడ్డి, మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజ,వైకుంఠం మల్లికార్జున,శశికళతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా పలువురిని టిడిపి నుండి వైసిపిలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగనన్న అన్ని పార్టీలు బలమైన నాయకులతో పొత్తు పెట్టుకుంటే వైసిపి పార్టీ ప్రజలతో పొత్తు పెట్టుకుంటుందని అన్నారు.రాష్ట్రంలో అక్క,చెల్లెమ్మలకు అమ్మ ఒడి,ఆసరా,చేయూత పతకాలు ఆగిపోకుండా ఉండాలంటే వైసిపి అధికారంలోకి రావాలని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే పథకాలు అన్ని రద్దు చేస్తారని తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో ప్రతి గడపగడప తిరిగి ఓటు అడిగానని ఎన్నికల సమయంలో పది రోజులు ముందు వచ్చి బజార్ల వెంట తిరగివెళ్లి పోలేదన్నారు. నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, కార్యకర్తకు విరుపాక్షి అండగా ఉంటాడని అన్నారు. గత పాలకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి వైసిపి పార్టీ పాలు తాగి రొమ్ములు గుద్దారని అన్నారు.పది ఏళ్లు అవకాశం కల్పించి ఎంఎల్ఏ,మంత్రి పదవులు ఇచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడిచి నీతులు చెబుతున్నారని నాడు శత్రువులు నేడు మిత్రులు అయ్యారని అన్నారు.ఆలూరు నియోజకవర్గంలో తాగునీరు,సాగునీరు సమస్య అధికంగా ఉందని ఎంఎల్ఏగా అవకాశం కల్పించిన వెంటనే హంద్రీనీవా నుండి సాగునీరు.వేదావతి నుండి తాగునీరు అందిస్తామని తెలిపారు.గాజులదిన్నె నుండి దేవనకొండ మండలానికి పుష్కలంగా తాగునీరు ఏర్పాటు చేయవచ్చని అలాగే మండలంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బుర్రకుంటలో మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి విరుపాక్షి

# దోచుకో... దాచుకో జగన్ నినాదం

- నంద్యాలను టూరిజం హబ్‌గా మారుస్తా
- ఆదరించండి... ఆశీర్వదించండి
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో టీడీపీ నాయకులు విజయశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, బోయ వెంకటేశ్వర్లు, సోముల రవీంద్రనాథ్‌రెడ్డి, గండ్ల సుధాకర్, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ కార్యద ర్శి తులసిరెడ్డిలు రోడ్ షోలో పాల్గొన్నారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరుతూ ఆశీర్వదించండి, మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకోవాలని కోరారు. ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివృద్ధి అని భ్రమ కల్పించిన ఎమ్మెల్యే శిల్పా రవికి కళ్ళు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఏమిటో చూపిస్తామన్నారు. శిల్పా రవి తన ఎమ్మెల్యే నిధులను సక్రమంగా వినియోగించిలేక పోయారన్నారు. నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన నంద్యాల పట్టణంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు. దీంతో ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. టీడీపీ హయాంలో మంచి పాలన జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేశారని ఆరోపించారు. నంద్యాల పట్టణాన్ని తెలుగుదేశం పార్టీ ఏనాడో అభివృద్ధి చేసిందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంసం పాలనకు తెర లేపిందన్నారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. నంద్యాల నియోజకవర్గం పట్ల తమకు పూర్తి అవగాహన ఉందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో శిల్పా కుటుంబ సభ్యుల అక్రమాలను వెలుగులోకి తెస్తామన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న ఫరూక్ చిత్రంలో భూమా బ్రహ్మానందరెడ్డి

మున్సిపాలిటిని తమ గుప్పెట్లో పెట్టుకొని ఆడిస్తున్నారన్నారు. శిల్పా సోదరులతోపాటు ఎమ్మెల్యే శిల్పాకు ఓటమి తప్పదన్నారు.

**రోడ్డంతా పూల వర్షం ... హారతులతో ఘనస్వాగతం**

కానాల గ్రామంలో రోడ్ షోలో రోడ్లన్నీ పువ్వులతో నిండిపోయాయి. భారీ జనసందోహంతో రోడ్ షో చేసిన ఎన్ఎండి ఫరూక్‌కు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక టీడీపీ నాయకులు అన్ని ప్రాంతాల్లో పువ్వుల వర్షం కురిపించారు. అలాగే ఆయా వీధుల్లోని మహిళలు హారతులు ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు.

**తెదేపా హయాంలోనే ఎన్జీవోస్ కాలనీ అభివృద్ధి**

- నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతాం
- ప్రజాగళం బహిరంగ సభలో ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా

ఎన్జీవోస్ కాలనీ అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీయేనని, నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం ఎన్జీవోస్ కాలనీ 18వ వార్డులో టీడీపీ నాయకులు రాంపల్లె రామిరెడ్డి, రామయ్యల ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టి మేనిఫెస్టోలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, తల్లికి వందనం క్రింద సంవత్సరానికి రూ.15000, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏడాదికి రూ. 20 వేలు, నిరుద్యోగ భృతి క్రింద రూ. 3000, బిసి రక్షణ చట్టం గురించి ప్రజలకు వివరించారు. 42వ వార్డు, బైటిపేటలలో భూమా బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాలలో విజయం ఖాయమన్నారు. తెదేపా మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖలీల్, జనసేన నాయకులు సాయి, అధిక సంఖ్యలో టీడీపీ, జనసేన కార్యకర్తలు , నాయకులు పాల్గొన్నారు.

**వైసీపీ లీగల్ సెల్ మెంబర్ టీడీపీలో చేరిక**

నంద్యాల స్థానిక టీడీపీ కార్యాలయం నందు ఆళ్ళగడ్డ టీడీపీ నేత గంగుల పృథ్వీరాజ్ కుమార్‌రెడ్డి , ఎన్జీవోఎస్ కాలనీ కె. కృష్ణమాచారి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా లీగల్ సెల్ మెంబర్ మరియు గంగుల సమీప బంధువు గాలి అమర్నాథరెడ్డి, కాంట్రాక్టర్ ఎస్ రంగయ్య, మాజీ మంత్రి వర్యులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి తెలుగుదేశం కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిద్దాం


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలలో సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకొని రాష్ట్ర ప్రజలందరం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుదామని నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన బండి ఆత్మకూరు, యర్రగుంట్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందించడానికి వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మరోమారు గెలిపించుకొని ఆంధ్ర రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజానికాన్ని మరింత అభివృద్ధి బాటవైపు నడిపించుకుందామని తెలిపారు. గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు పదవులు చేపట్టారు కాని వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఎవరూ చేయని విధంగా రాష్ట్రం అంతా పాదయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకొని ఎవరికి ఏయే పథకాలు వర్తింపజేయాలో ఆయనకు పూర్తిగా అవగాహన ఉందన్నారు. అందువలన ప్రజలందరు మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ దేశు వెంకట రామిరెడ్డి, వైస్ ఎంపీపీలు రాగాల రమణ, ముంతల మధురాణి, సర్పంచ్ సంధ్య, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి సుజాతమ్మ, యువ నాయకుడు దీపు కాంతరెడ్డి, సుబ్బారెడ్డి, వెంగళరెడ్డి పేట సోమశేఖర్ రెడ్డి, ఈర్నపాటు పెద్దరామ సుబ్బారెడ్డి, యర్రగుంట్ల సర్పంచ్ కాలూరి శ్వేతకుమారి, ప్రసాద్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్‌సిక్స్ పథకాలు పేదలకు వరం

## టీడిపి నాయకులు మహేష్‌యాదవ్


సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్న మహేష్‌బాబు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరమని జక్కసానికుంట్ల గ్రామ టిడిపి నాయకులు మహేష్‌యాదవ్ అన్నారు. సోమవారం గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన రమ్యారెడ్డి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రమ్యారెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ విజయం కోసం ఆమె కోడలు రమ్యారెడ్డి దూకుడు పెంచారు. సోమవారం మండలంలోని రాంపురం కొట్టాల, రాంపురం, చిన్నజొన్నగిరి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలతో రమ్యారెడ్డి మాట్లాడుతూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ నెల 13వతేదీ జరిగే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ, ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. అంతకుముందు రాంపురం మాజీ ఎంపీటీసీ మెంబర్ గంప్పల ఈరన్నతోపాటు ఆ గ్రామానికి చెందిన మరో ఐదు కుటుంబాలు వైసీపీలో చేరాయి. రమ్యారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్‌లద్దుకమల్‌బాషా, ఎంపీటీసీ పుష్పావతి, వైసీపీ నాయకులు వెంకటేష్, గంగాధర్, సయ్యద్‌హుసేన్‌బాషా, ఓబులేసు, గోవిందరాజులు, రామాంజనేయులుయాదవ్ పాల్గొన్నారు.

# ప్రతి అడుగు... శిల్పా గెలుపు కోసమే

- హోరెత్తిస్తున్న నాయకులు, కార్యకర్తల వైసిపి ఎన్నికల ప్రచారం
- వాడ వాడల శిల్పా సైనికుల ప్రచారాలు


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు మహబూబ్ బాష, హుసేన్, మునలిమడుగు బాషలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడు, ప్రజాసేవకుడు, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తు అన్నివేళల అందుబాటులో ఉండి అండగా నిలిచిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించుకునేకుందు ప్రతి అడుగు ఆరాటపడుతోంది. భగ భగ మండే ఎండలను సైతం లెక్కచేయకుండా సైనికుల్లా దూసుకుపోతు శిల్పా గెలుపుకోసం కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి అంటే చూపించారని, రైతులు, మహిళలు, యువతకు అండగా నిలిచి సేవకు మారుపేరుగా నిలిచిన శిల్పా గెలుపే లక్ష్యమంటూ శిల్పన్న దండు వాడ వాడల ప్రచారాన్ని హోరెత్తించేస్తుంది. మా బతుకులు మారడంతో పాటు భావితరాలకు బంగారు బాటలు వేసేందుకు వైసిపి ప్రభుత్వం మళ్ళీ రావాలని, నియోజకవర్గంలో శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి గుండె ఆరాటపడుతోంది. ఈ క్రమంలో పట్టణంలో వైసిపి నాయకులు విజయ్ చౌదరి, రాజగోపాల్, పువ్వాడి భాస్కర్, సయ్యద్ మీర్, అంజాద్ బాష, కలిముల్లా, నాగరాజు, అహ్మద్ రసూల్, మొల్ల మహ్మద్ రఫీ, ముస్తఫా, రంగస్వామి, ఎం.ఎ రషీద్, పాణ్యం పార్వతి, పార్వతి, హుసేన్, మహబూబ్ బాష, చేపల రఫీక్, మునలిమడుగు బాష, బైరాపురం మహబూబ్ బాష, ఇందిరేశ్వరంలో నారాయణ రెడ్డి, శ్రీపతిరావుపేటలో పుల్లారెడ్డి, ఎస్ఎన్ తాండాలో శివశంకర్ నాయక్, కరివేన సురేష్, కురుకుందలో గౌండ మాబాష, శంకర్ రెడ్డి, వెంకటాపురంలో రమణా రెడ్డి, లక్ష్మిరెడ్డి, కుంట శివారెడ్డి, బాపనంతాపురంలో రాజేష్, కృష్ణాపురంలో పుల్లారెడ్డి,లక్ష్మిరెడ్డి, పెద్ద అనంతాపురంలో లక్ష్మిరెడ్డి, సిద్దపల్లెలో ఎల్లారెడ్డి, ముష్టపల్లిలో రవినాయక్, తదితరులు ప్రచార మోత మోగిస్తున్నారు. సంక్షేమ ఫలాలు అన్నివ ర్గాల ప్రజలకు అందాలంటే శిల్పన్నను మరోసారి గెలిపించుకోవాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు పువ్వాడి భాస్కర్

This may be published in Newspapers and TV from the day following the last date **for withdrawal of candidature and up to 08-04-2024..**

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25" September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of2011 (Public Interest Foundation &6)rs. Vs. Union of India &Anr.)

Name and address of candidate: BC JANARDHAN REDY S/O LATE B.C.GURREDDY, H.No. 10-96, Near Old Bus stand, BC Gurreddy colony, 140-BANAGANAPALLE ASSEMBLY CONSTITUENCY, Nandyal District.

Name of political party: Telugu Desam Party

(Independent candidates should write "Independent" here)

Name of Election A.P. Assembly General Elections -2024

*Name of Constituency: 140-Banaganapalle Assembly Constituency

I, BC JANARDHAN REDDY (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending criminal**

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | 1) JFCM court, Banaganapalle. | C.C No. 168 / 2024 Dated: 22-07-2024 for appearance | Pending | 1). U/s 341 r/w 34 of I.P.C.Restraing the general public place by parking water tanker and causing in conveyance to the passes and the defacto complainant i.e. YD Vigneswarudu. |
| 2 | 2) No charge sheet as it is bindover case. | Cr No. 263/ 2023, of Banaganapalle P.S.Dated: Nil as it is bindover case. | Pending | 2) Sec. 151 of Cr. P.C. Bind over case |
| 3 | 3), JFCM Court, Banaganapalle | C. C No. 10 /2024, Dated:27-04-2024 for appearance | Pending | 3) Sec. 171 and 188 of I.P.C.Trespassed in to the premises of Urdu gar and Sadhikahan building without any permission from the government officials and caused damage by illegal constructions. |
| 4 | 4) No charge sheet as it is bindover case. | Cr.No 133/2023, of Nandyal 3 town P.S. Dated: Nil as it is bindover case. | Pending | 4) Sec. 151 of Cr. P.C. To prevent causing disturbance to the public |
| 5 | 5) JFCM Court, Banaganapalle. | 5)C.C No. 260 /2023, Dated: 30-05-2024 for appearance. | Pending | 5) Sec. 341 r/w 34 of I.P.C. organiged public meeting with general public and causing obstruction to the passers and vehicles in the public road |
| 6 | 6) No charge sheet as it is bindover case and preventive arrest. | 6) Cr.No 298/2021, of Banaganapalle P.S. Dated: Nil as it is bindover case. | Pending | 6) Sec. 151 of Cr. P.C. Preventive arrest when they are going to participate in dharna. |
| 7 | 7) Honourble S.C., S.T. court, Kurnool | 7) S.C. /S.T. No. 75/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending7) Sec. 447, 427 r/w 34 I.P.C and 3 (g), (r), (u) of SC/ST (POA) Criminal trespass followed by damage to the property against a S.T person and also atrocity made on defacto complainant by upper class people |

## సూపర్ సిక్స్ పథకాల ప్రచారకర్తగా సయ్యద్ హైదర్



మాజీ ఎమ్మెల్యే బీసీతో హైదర్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె నియోజకవర్గంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటి గురించి వివరించ డానికి ప్రచారకర్తగా హోటల్ అసోషియేషన్ అద్యక్షులు సయ్యద్ హైదర్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తారన్న నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని ఇంతటి నమ్మకాన్ని తనపై ఉంచిన వారి నమ్మకాన్ని వొమ్ము చేయకుండా కష్టపడతానని తెలిపారు.

## అందరం కలిసి రాష్ట్రాన్ని కాపాడుకుందాం: టీజీ భరత్

**(మొదటిపేజి తరువాయి..)**

అన్ని వర్గాలు నష్టపోయాయని, పన్నులు, విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువులు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వైసీపీ పాలన చూసిన ప్రజలు ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఇక కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల సమస్యలన్నీ తీర్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నగరంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక పరిశ్రమలు తీసుకవచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. గౌండ, ఎలక్ట్రిసిటీ, ప్లంబర్ కార్మికులకు నిత్యం పని దొరికేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో ఉన్న తనను ప్రజలందరూ దీవించి ఎమ్మెల్యే చేయాలని కోరారు. తనకు ఒక్కసారి ఎమ్మెల్యే అవకాశం ఇస్తే పనితీరు ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్, టీడీపీ నాయకులు తెలుగు మహేష్, రఘునాథ్‌సింగ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



ప్రచారం నిర్వహిస్తున్న బీసీ క్షీరారెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** బనగానపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వ హించిన ప్రజాగళం కార్యక్ర మంలో బీసీ క్షీరా రెడ్డి, మాధ వి రెడ్డి, బీసీ మౌర్య నాథ్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గ్రామ టీడీపీ, జనసేన నాయ కులు ఘనస్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబం లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో తెలుగుదేశం ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. దీనితోపాటే తల్లికి వదనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000లు అంతేకాకుండా అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక నెలకి 4వేల ఫించన్ ఇంటి దగ్గర అందజేస్తుంది అం తేకాకుండా ఏప్రిల్ నెల నుంచే 4వేలు ఫించన్ ఇస్తుంది పెంచిన 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్ నెలతో కలిపి మొదటి నెల జులై ఒకటి నుంచే 4000వేల ఫించన్ ఇస్తుంది పెంచిన 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్‌తో కలిపి మొదటి నెల జులై ఒకటిన 7000 ఫించన్ అందజేస్తుంది. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యా సిలిండర్లను ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వార స్థానిక బస్సుల్లో మహిళందరికీ టికెట్టు లేని ప్రయాణసౌకర్యం తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కల్పిస్తుందని తెలిపారు. ఇక 20 24లో టీడీపీ , జనసేన పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాతో ప్రజల జీవితాల్లో మార్పు రావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్‌భవిష్యత్తు గ్యారంటీ పథకాల గురిం చి ప్రజలకువివరించారు.టీడీపీ,జనసేననాయకులు,కార్యకర్తలు,బీసీఅభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీతో పొత్తును ముస్లింలు స్వాగతిస్తున్నారు: టీజీ భరత్



భరోసా యాత్ర నిర్వహిస్తున్న టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బీజేపీతో టీడీపీ పొత్తును ముస్లింలు స్వాగతిస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని 8వవార్డు, 24వవార్డులో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వం ఆపేసిన సంక్షేమ పథకాలను మళ్లీ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు ఎలాంటి పరిస్థితుల్లో కుదురిందో ముస్లింలు గ్రహించారన్నారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపాలంటే అందరూ ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందని తనను కలిసిన ముస్లిం సోదరులు చెప్పినట్లు టీజీ భరత్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక రంజాన్‌తోఫా, షాదీముబారక్ పథకాలు అందడం లేదన్నారు. కర్నూలు నగరంలో ఉన్న ముస్లింల తనకు పూర్తి స్థాయిలో మద్ధతు తెలుపుతున్నారన్నారు. తాను గెలిచిన తర్వాత కర్నూలు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, టీడీపీ నాయకులు, బూత్‌ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 8) Honourble S.C., S.T. court, Kurnool. | 8) S.C. /S.T. No. 175/2021, on file of Honourble S.C., S.T. court, Kurnool | Pending | Pending 8) Sec. 324, 307, 147, 148, 341, r/w 149 of I.P.C. Sec. 3 (1) (r) 3(1) (s), SC/ST. (POA).Abusing in the name of caste and attempt to commit murder and wrongful restraint by way of rioting and causing injury.t |
| 9 | 9) No Charge Sheet as it is bindover case. | 9) No Charge Sheet as it is bindover case. | Pending | 9) Sec. 151 of Cr. P.Cpreventive arrest for causing gathering of public |

**(B) Details about cases of conviction for criminal offences:**

| S1. no. | Name of Court &date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | NO | Not Applicable | Not Applicable |
| 2 | NO | Not Applicable | Not Applicable |
| 3 | NO | Not Applicable | Not Applicable |
| 4 | NO | Not Applicable | Not Applicable |
| 5 | NO | Not Applicable | Not Applicable |
| 6 | NO | Not Applicable | Not Applicable |
| 7 | NO | Not Applicable | Not Applicable |
| 8 | NO | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, **mention the election concerned in place of name of constituency.**

sd/ BC Janardhan Reddy
Contesting Candidate-TDP
140-Banaganapalle Assembly Constituency

# ఎమ్మిగనూరుకు 24 గంటల పాటు త్రాగునీరు అందించే బాధ్యత నాదే

**చేనేత కార్మికులందరికీ మగ్గం షెడ్లు.. టెక్స్ టైల్ పరిశ్రమను తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తాం**

**చేనేత ఆత్మీయ సమావేశంలో టీడీపీ అభ్యర్థి బీవీ**




చేనేత సమావేశంలో మాట్లాడుతున్న బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** గతంలో నా తండ్రి బీవీ.మోహన్‌రెడ్డి మూడుపూటల తాగునీటినిఅందించారని, టీడీపీ అధికారం లోకి రాగానే గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జిడిపి ద్వారా 146 కోట్లతో తీసుకొచ్చిన ప్రాజెక్టు ద్వారా దాన్ని పూర్తి చేసి ఎమ్మిగ నూరు పట్టణానికి 24 గంటల పాటు తాగునీరు అందించే భాధ్యత తనదే నని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ. జయనాగేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం స్థానిక 25వ వార్డు ఎస్ఎంటి కాలనీ లో చేనేత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీవీ మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు ప్రజలకు ఉపాధి కల్పించడానికి టెక్స్ టైల్ పార్క్ పరిశ్రమ తేవడం,అద్దె ఇళ్లలో ఉన్న వారికి గృహాలు ఇవ్వడం, పట్టణానికి తాగునీరు అందించడం తన మొదటి లక్ష్యమని వెల్లడించారు. తాను బనవాసి వద్ద 100 ఎకరాలలో తీసుకొచ్చిన టెక్స్ టైల్ పార్క్ రాకుండా వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. 2014-19 వరకు ఐదేళ్లు తనకు ఎమ్మెల్యేగా అవకాశంఇచ్చి ఉంటే ఈపాటికిఈమూడు ప్రాజెక్టులను తీసుకురావడం జరిగి ఉండే దన్నారు. తానుతీసుకొచ్చిన ప్రాజెక్టులన్ని ముందుకు తీసుకెళ్లాలని గతంలో స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. టీడీపీ అధికారంలో కి రాగానే ఎమ్మిగనూరు చేనేత కార్మికులందరికీ మగ్గం షెడ్లను ఏర్పాటు చేసి తీరుతామని చేనేతలకు బీవీ హామీ ఇచ్చారు. టీడీపీ మేనిఫెస్టోలో చేనేతలకు పవర్‌లూమ్ 500యూనిట్లు, 200 ఉచి తంగా విద్యుత్‌తో పాటు నేతన్న నేస్తం ఇంకా మెరుగ్గా అందిచడం, 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ ఇస్తామని తెలిపారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను నిండు మనస్సుతో ఆశీర్వాదించాలని విజ్ఞప్తి చేశా రు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఉప్పర రవి, టీడీపీ నాయకులు మాచాని శివకుమార్, మిన్నప్ప, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఆళ్లగడ్డ శాసనసభ్యులు, ఆళ్లగడ్డ నియోజకవర్గం వైకాపాఎమ్మెల్యే అభ్యర్థి గంగులబిజేంద్రా రెడ్డి(నాని) అన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం, దొర కొట్టాల, ఆర్ కృష్ణాపురం, బాచేపల్లె, మర్రిపల్లె గ్రామాలలో ఎన్నికల ప్రచార రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.నాడు నేడు కార్యక్రమంతో గ్రామీణ ప్రాంత పాఠశాలలను అత్యాధునిక సాంకేతిక పాఠశాలలు గాతీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేనన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి అక్క చెల్లమ్మలకు ఆసరా, చేయూత, అమ్మఒడి ఇచ్చి అండగా నిలిఛాడన్నారు.జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,పేద ప్రజల గడప వద్దకు సంక్షేమ పథకాలు వస్తాయన్నారు.ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలు నమ్మి మోసపోవద్దన్నారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి మీ బిడ్డ మీ గంగుల. బ్రిజెంద్ర రెడ్డినీ ఎమ్మెల్యే గా, పోచా బ్రహ్మానందరెడ్డి ని నంద్యాల పార్లమెంట్ ఎంపీ గా గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



రోడ్ షో నిర్వహిస్తున్న దృశ్యం

# ఆర్ .కృష్ణాపురంలో వాసు ఇంటింటి ప్రచారం..



ప్రచారం నిర్వహిస్తున్న దృశం

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసు సోమవారం సాయంత్రం మండల ంలోని ఆర్ కృష్ణాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. మే 13 వ తారీఖున జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియను, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి లను గెలిపించాలని ఓటర్లను కోరారు.తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధికి నాంది




బీసీ ఇందిరమ్మను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** తెలుగుదేశంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. సోమవారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరమ్మ రామతీర్థం, బీరవోలు, చెరువుపల్లె గ్రామాల్లో పర్యటించారు. చెరువుపల్లె గ్రామంలో చాకలి నాగమ్మ అనే మహిళతో 5 సంవ త్సరాల నుండి పెన్షన్ ఇవ్వడం లేదని గొళ్ల నాగేశ్వరరావు అనే ఒక సాధువుపైన రాజకీయం చేసి రెండు సంవత్సరాల నుంచి ఫించన్ ఇవ్వడం లేదని సుమిత్ర అనే మహిళ వితంతు ఫించన్ కోసం అటు వాలంటీరు, ఇటు సచివాలయం చుట్టూ తిరుగుతూ వేలకు వేలు లంచాలు ఇచ్చినా ఫించన్ మంజూరు అవ్వలేదన్నారు. సామాజిక న్యాయం అందరికీ న్యాయం చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప ఎవ్వరికీ న్యాయం జరగలేదన్నారు. ఐదు సంవత్సరాల నుండి బోరు వేయించడం చేతకాక ఎన్నికల ముందు వేయించి కోడ్ వల్ల అధికారులు ఆపితే ఆ నింద బీసీ కుటుంబం మీద వేయడం సిగ్గుచేటని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చెరువుపల్లెలో ప్రతి కాలనీకి సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా , స్థలం లేని వారికి ఇండ్ల పట్టాలు, ఐక్య సంఘం బిల్డింగ్, దోభీఘాట్ నిర్మిస్తామని ఆమె తెలిపారు.

# అవకాశం ఇవ్వండి నందికోట్కూరును అభివృద్ధి చేస్తా..

**- మిడ్తూరు మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ సాధిస్తాం - మాండ్ర**

**- గ్యారెంటీలేనిది జగన్ ప్రభుత్వం - సూపర్ సిక్స్‌తో గ్యారెంటీ టీడీపీ ప్రభుత్వం - కాతా**



రోడ్డు షో నిర్వహిస్తున్న మాండ్ర, గిత్తా

**మిడ్తూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంబాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని సూపర్ సిక్స్ పథకాలతోనే గ్యారెంటీ టీడీపీ ప్రభుత్వమని గ్యారెంటీలేనిది జగన్ ప్రభుత్వమని బన్నూరు, చింతలపల్లి, మాసాపేట, ఉట్లదడియా, కలమందలపాడు గ్రామంలో రోడ్డు షోలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికోట్కురు తెలుగుదేశం పార్టి అభ్యర్థి గిత్తా జయసూర్య రోడ్డు షోలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి నందికోట్కూరును అభివృద్ధి చేసి చూపిస్తానని నేను సాధారణ రైతు కుటుంబం నుండి అసెంబ్లీకి పోటీ చేస్తూన్నానని నందికోటూకరు నియోజకవర్గపు అడుగుఅడగున సమ్యలు తెలుసని ముఖ్యంగా పేదలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం బాగుపడాలని సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఆడబిడ్డకు 1500ల రూపాయలు, ఇంట్లో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000, నిరుద్యోగులకు నెలకు 3000ల రూపాయల నిరుద్యోగభృతి, ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం తదితర సూపర్‌సిక్స్ పథకాలను అందిస్తామని అభివృ ద్ధికి ఓటు వేసి 1వ తేదినే 4000ల రూపాయల పింఛన్‌ను ఇంటింటికి అమలు చేస్తామన్నారు. మీరు ఎంత మెజారిటీతో గెలిపిస్తే ఈ యొక్క మండలానికి అన్ని టీఎంసీల సాగు నీరును రైతన్నలకు అందజేస్తానని మల్లిఖార్జున రిజర్వాయరు ప్రాజెక్టును రద్దు చేస్తామని మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు తీసుకొని లిఫ్టు ఇరిగేషన్ సాధిస్తామని మాండ్ర శివానందరెడ్డి దేవనూరు, చింతలపల్లి రోడ్డు షోలో హామీ ఇచ్చారు. ఈ నెల బాబు కోసం రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై ఈవిఎంలపై ఓటు వేసి గెలిపించి ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గిత్తా జయసూర్యకు, మరొక ఓటు బైరెడ్డి శబరమ్మకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. గెలిపిస్తే రైతాంగానికి సాగునీటి ప్రాజెక్టుతో పాటు లిఫ్టు ఇరిగేషన్ సాదిస్తామని అలగనూరు రిజర్వాయరు మరమ్మత్తును, ల్యాండ్ టైటలింగ్ యాక్టును రద్దు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ గుండం రమణారెడ్డి, నందికోట్కూరు కౌన్సిలర్ జాకీర్ హుశేన్, వంగాళ శివరాంరెడ్డి, మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మాసాపేట వీరారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దేవనూరు మాజీ సర్పంచ్ నాగేంద్రుడు, చింతలపల్లి వెంకటేశ్వరెడ్డి, మణివర్ధన్‌రెడ్డి, రమణారెడ్డి, చౌట్కూరు నరసింహా గౌడ్, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, సర్వోత్తంరెడ్డి, మొహినుద్దిన్, సుభాన్, డీలర్ వెంకటేశ్వర్లు, వెంకటయ్య, ఐటీడీపీ కన్వీనర్ ఇండియాజ్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపికి విభజన హామీలు నెరవేర్చే హక్కు కాంగ్రెస్‌దే

– కాంగ్రెస్ ఎంఎల్ఏ అభ్యర్థి ఆరకట్ల నవీన్‌కిషోర్
– రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
– రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం అభివృద్ధి


ప్రచారానికి బయలు దేరుతున్న ఆరకట్ల నవీన్ కిషోర్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన విభజన హామీలను నెరవేర్చే హక్కు కేవలం కాంగ్రెస్ పార్టీకి ఉందని,రైతులకు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి ఆరక ట్ల నవీన్ కిషోర్ అన్నారు.సోమవారం ఆలూరు మండలంలోని మరకట్టు,చిన్నహోతూరు,పెద్దహోతూరుతో పాటు పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రాష్ట్రంతో పాటు దేశ ప్రజలు కోరుతున్నారని అన్నారు.భవిష్యత్తు నాయకుడు రాహుల్ గాంధి దేశ ప్రజలకోసం మతత త్వ పార్టీలను ఎండగడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేశారని అలాగే మ ణిపూర్ నుండి గుజరాత్ వరకు న్యాయ యాత్ర చేశారని దేశ ప్రజలు మోడి మాయలో పడి కేవలం దేశ రక్షణ అంటూ యువకులను మోసం చేస్తున్నారని అన్నారు.దేశంలో 20 లక్షల ఉద్యోగాలు కాళీ ఉన్న ఇంతవరకు మోడి ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు చూపించలేదన్నారు. బిజెపి ప్రభుత్వం శ్రీరాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తుందని భారతదేశం లౌకికి దేశం అని కులాలు,మతాలు అడ్డం పెట్టుకొని రాజకీయాలను చేసేవారు ఎక్కువ రోజులు మనుగడ సాదించలేరన్నారు.కాంగ్రేస ప్రభుత్వం ఇటు కర్నాటక,అటు తెలంగాణలో బ్రహ్మండమైన పాలన సాగిస్తుందని త్వరలో జరగనున్న ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, సంపత్, రాజు, లక్ష్మన్న, వెంకేష్, రామాంజినేయులు పాల్గొన్నారు.

# హోం ఓటింగ్ వినియోగించుకున్న వృద్ధులు



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నడవలేని స్థితిలో ఉండి పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు ప్రభుత్వం హోం ఓటింగ్ కల్పించడంతో ఆయా గ్రామాల్లోని వృద్ధులు తమ ఇంటి వద్దనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రంలో సువర్ణయుగం రాబోతుంది

రాజధాని, ఉద్యోగ అవకాశాలు కావాలంటే సైకిల్ రావాలి
చిప్పగిరి, ఆలూరు మండలాల్లో వీరభద్రగౌడు విస్తృత ప్రచారం


వీరభద్రగౌడు,మీనాక్షినాయుడులకు గజమాలతో సన్మానం చేస్తున్న దృశ్యం

**ఆలూరు, చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే సువర్ణయుగం వస్తుందని ఏపికి రాజధాని రావాలన్నా, యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆలూరు టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి వీరభద్రగౌడు, ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజులు అన్నారు.సోమవారం ఆలూరు,చిప్పగిరి మండలాల్లో తెదేపా అభ్యర్థి వీరభద్రగౌడు సుడిగాలి పర్యటన చేశారు.అలాగే ఆలూరు మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజుతో కలిపి ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ రావాలంటే సైకో పోవాలని రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. రాజధానిని,సచివాలయాలను ఇలా పలు ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టి బటన్‌లు నొక్కుతున్న జగన్ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు.ఏడాదికి జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగనన్న కేవలం వైసిపి కార్యకర్తలక బటన్ లు నొక్కుతున్నారని ఇటీవల అమ్మఒడి,చేయూత,ఆసరా,రైతు భరోసాలకు బటన్ లు నొక్కినా కేవలం 10 శాతం మందికి మాత్రమే నగదు వారిఖాతాల్లో జమ అయ్యిందని మిగతా 90 శాతం మందికి జమ కాలేదన్నారు.ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకున్నా ఉత్తుత్తి బటన్‌లు నొక్కారని అన్నారు.పెద్దహోతూరు గ్రామంలో ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజుతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించి ఉచ్చు వీరప్పతాతను దర్శనం చేసుకున్నారు.వచ్చే ఎన్నికలు అధికార దర్పానికి నిజాయతికి జరిగే యుద్ధమని దీనికి మేము ఎప్పుడే సంసిద్ధంగా ఉన్నామని అన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మీనాక్షినాయుడు,ఎంపిటిసి రజని,మండల కన్వీనర్ షేక్షావలి,నరసింహులు,వెంకటేష్,రంగ స్వామి,హరినాథ్,భీమా మారుతి,కొండా పురుషోత్తం,రామాంజినయులు పాల్గొన్నారు.

# కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలోకి జోరుగా వలసలు


కోట్ల సుజాతమ్మ సమక్షంలో టిడిపిలో చేరిన బోయిన్‌చెరువుపల్లె, లక్ష్మితాండ గ్రామ నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ సమక్షంలో రోజురోజుకు తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. మండలంలోని బోయిన్ చెరువుపల్లె, లక్ష్మితాండ గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి ఆధ్వర్యంలో కోట్ల సుజాతమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో బోయినచెరువుపల్లె గ్రామానికి చెందిన వి.వెంకటరాముడు, ప్రసాదు, రామయ్య, మోహన్, శేఖర్, ప్రతాప్, గోవర్ధన్, రాజశేఖర్, నాగరాజులతోపాటు మరికొందరు, లక్ష్మితాండ గ్రామానికి చెందిన తిరుపాల్‌నాయక్, అచ్చు బాలునాయక్, లక్ష్మిరామ్‌నాయక్, బాలునాయక్, నాగేంద్రనాయక్, చిన్నతావూరే నాయక్, శ్రీరాములునాయక్‌లతో పాటు మరికొందరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అప్పుల పాలైన రాష్ట్రాన్ని మళ్లీ ఏపీ ఆర్థికాభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబునాయుడు వస్తేనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే బీ.సీ.జనార్ధనరెడ్డి అణన్నారు. సోమవారం మండలంలోని గుళ్ళదుర్తి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా ముఖ్యమని అలాంటి సమర్థవంతమైన నాయకత్వం కావాలంటే తెలుగుదేశం పార్టి అధికారంలోకి రావాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగించిందని అలాంటి పాలనను ప్రజలు అర్థం చేసుకున్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో తెలుగుదేశం పార్టి మరింత బలోపేతం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందన్నారు. గుళ్ళదుర్తి గ్రామ మహిళలు బీసీ జనార్ధనరెడ్డికి హారతీతో సాదరంగా ఆహ్వానించారు. అలాగే మండలంలోని బిజనవేముల గ్రామంలో మూతపడిన ఆర్వో ప్లాంట్‌ను గెలిచిన మూడు నెలలో తిరిగి ప్రారంభిస్తారని బీసీ హామీ ఇచ్చారు. జోలదోరాసి రిజర్వాయరును తుంగలోకి తొక్కిన అసమర్థ కాటసాని అని విమర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన రావటం పట్ల బీసీ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టి నాయకులు పరమేశ్వరెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


బీసీకి హారతి పడుతున్న మహిళలు

# ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న ఆర్కా ఆసుపత్రి, జియోన్ ఆసుపత్రి, స్టార్‌కేర్ ఆసుపత్రి, సహస్ర ఆసుపత్రులను సోమవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సంచాలకుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫైర్ ఎన్‌ఓసీ తప్పనిసరిగా ఉండాలన్నారు. 50వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి ట్యాంక్ ఉండాలని, తాగునీటి వసతిని కల్పించాలని, విద్యుత్ సంబంధిత వైరింగ్ సక్రమంగా ఉండే చూసుకోవాలన్నారు. సిబ్బందికి అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిక్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేలైన్స్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్, డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత, ప్రొజక్నసిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# అభివృద్ధి–సంక్షేమం వైసీపీకి వెన్నుదన్ను

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలో వైసీపీ చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. వైసీపీకి వస్తున్న ఆదరణను చూసి టీడీపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలో 3వ వార్డులో కౌన్సిలర్ సమ్మద్ ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిలు, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మైనార్టీ సంక్షేమ సలహాదారు హబీబుల్లా, ఏపీ స్టేట్ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాష, మాజీ ఉర్దూ అకాడమి చైర్మన్ డాక్టర్ నౌమాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీ సాలు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ విజయాన్ని కాంక్షిస్తూ నూతనంగా ఓటర్లుగా నమోదైన యువత స్వచ్ఛందంగా వైసీపీకి మద్దతు పలుకుతూ ప్రచారంలో తమతో నడుస్తున్నార న్నారు. స్వయం సమృద్ధిని సాధించే లక్ష్యంగా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మానిఫెస్టోను తప్పకుండా అమలు చేస్తామని హామినిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ముఖ్యమంత్రి జగన్ వైపే ఉన్నారన్నారు. తమ పాలనలో ఉద్యోగులు ఎన్నడూ అవమాన పడలేదన్నారు. చంద్రబాబు పాలనలో ఉద్యోగులు మానసిక వేదనకు గురయ్యారన్నారు. చంద్రబాబు మానిఫెస్టో ద్వారా ఏడాదికి రూ.1.50లక్షల కోట్ల వరకు సంక్షేమ పథకాలకు చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు వస్తాయో లేదోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును మూడు రోజులపాటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చాంద్‌బాయ్, గ న్ని కరీమ్, పడకండ్ల సుబ్రమణ్యం, ఖాజా బాబా తదితర కార్యకర్తలు, అభిమానులు, మాజీ వాలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నమ్మక ద్రోహంలో చంద్రబాబుకు చంద్రబాబే సాటి**
**–జగన్ అధికారం చేపట్టడం తథ్యం**

–టిడిపి నేతల వెన్నుల్లో వణుకు
– ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**–ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**

రాష్ట్ర ప్రజలను నమ్మక ద్రోహం చేయడంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఆయనకు ఆయనే సాటి అని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం నంద్యాల ఓల్డ్‌టౌన్ 4వ వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో శిల్పా రవి, ఎంఎల్‌సీ ఇస్సాక్ బాష, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారుడు అబిబుల్లా, మాజీ ఉర్దూ అకాడమి చైర్మన్ డాక్టర్ నౌమాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో చేసిన సంక్షేమ అభివృద్ధి నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవి, ఎంపీ పోచాల ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, సలాం, అక్బర్, రసూల్, ఉసేన్‌రెడ్డి, మహేష్, రామయ్య, సురేష్ తదితర వైసీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**జగనన్నతోనే రాష్ట్రం సుభిక్షం**

**సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించండి**
**– శిల్పా మహిళా బ్యాంకు ఛైర్‌పర్సన్ నాగిని రవి సింగారెడ్డి , ధరణిరెడ్డి**

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నతోనే సాధ్యమని నంద్యాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి, ధరణిరెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే రాష్ట్ర ప్రజలు మళ్లీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వైఎస్సార్‌నగర్‌లో కౌన్సిలర్ తూర్పు నాటి సావిత్రమ్మ, ఇన్‌చార్జి టివి రమణ ఆధ్వర్యంలో ఆమెఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. నాగిని రవి సింగారెడ్డి, ధరణిరెడ్డిలు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ శివకృష్ణ , సాయి, నరసింహ రావు, అంకాలయ్య, తిరుపతి, జాకీర్, సుబ్బయ్య, నరేష్, కుమ్మరి శివ, అన్వర్ బాషా, బోడిశెట్టి నరేష్ , కుమార్, ఆలీ బాష, విజయ్ కుమార్, దర్గయ్య, గీత, మదార్ బీ, నాగలక్ష్మి , మాధవి లత తదితరులు పాల్గొన్నారు.